వాంకిడి : కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎంపీపీ ముండే విమలాబాయి

రోడ్డు సౌకర్యం కల్పించాలని వినతి

వాంకిడి,జనవరి 5: గోందాపూర్‌కు రోడ్డు సౌకర్యాన్ని కల్పించాలని కోరుతూ శుక్రవారం ఎంపీపీ ముండే విమలా బాయి కలెక్టర్ బొర్కడే హేమంత్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. నవేగాం,టోక్కిగూడ, ఉర్వేతగూడ, గోం దాపూర్ గ్రామాలకు కొన్ని ఏళ్లుగా రోడ్డు సౌకర్యంలేక గిరిజన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. సం బంధిత అధికారులు స్పందించి రోడ్డు సౌకర్యం కల్పించాలని కలెక్టర్‌ను ఎంపీపీ కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ముండే దీపక్, గోందాపూర్ గ్రామపటేల్ భీమ్ ఉన్నారు.

విద్యార్థిని కుటుంబానికి ఆర్థికసాయం

రూ.5వేల నగదును అందిస్తున్న ప్రిన్సిపాల్ పర్శరాములు

కెరమెరి, జనవరి 5: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొద టి సంవత్సరం చదువుతున్న మొహర్లే స్వాతి కుటుంబానికి కెరమెరి కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. పర్శరాములు రూ.5వేల ఆర్థికసాయం అందించారు. మండలంలోని ఖైరి గ్రామంలో గత నెలలో విద్యుదాఘాతంతో జరిగిన అగ్ని ప్రమాదంలో చంద్రయ్య ఇల్లు పూర్తిస్థాయిలో కాలిపోయింది. విషయం తెలుసుకున్న ప్రిన్సిపాల్ గ్రామానికి చేరుకొని బాధిత కుటుం బానికి రూ.5వేల నగదును అందించారు. పత్తి, ఆహార ధాన్యా లతో పాటు పూర్తి ఆస్థిని కోల్పోయిన కుటుంబానికి మానవ తవాదులు ఆర్థికసాయం చేసి ఆదుకోవాలని వారు వేడు కుంటున్నారని పేర్కొన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్ట్

వాంకిడి,జనవరి 5 : మండలంలోని బంబార గ్రామశివారు ప్రాంతంలో పేకాట స్థావరంపై పోలీసులు మెరుపుదాడి చేశా రు. ఎస్సై సాగర్ తెలిపిన ప్రకారం..గురువారం రాత్రి బంబార గ్రామశివారులో పేకాడుతున్నారని అందిన పక్కా సమాచారం మేరకు పోలీస్ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించగా పేకా డుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకున్నామని ఎస్సై తెలి పారు.వారి వద్ద నుంచి రూ. 2,250నగదు స్వాధీనం చేసుకొని ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. వాంకిడి పోలీ స్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో పేకాట ఆడినా,దేశీదారు, గుడుం బా విక్రయించినా వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

అంగన్‌వాడీ కేంద్రంలో అన్నప్రాసన

దహగాం, జనవరి 5 : మండలంలోని అమర్‌గొండ గ్రామం లోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం చిన్నారులకు అన్న ప్రాసన నిర్వహించారు. ఉగ్గు అన్నాన్ని తయారు చేసి చిన్నారు లకు తినిపిం చారు.అదేవిధంగా చిన్నారులకు మంచి పోషి కాహారం తినిపించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ అజ్రమ్మ, ఆయా పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- ఎంపీపీ అరిగెల మల్లికార్జున్ యాదవ్
- నేడు దరఖాస్తుల స్వీకరణకు చివరి రోజు

ఆసిఫాబాద్,జనవరి 5: రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజాపాలన దరఖాస్తుల కార్యక్రమాన్ని పకడ్బం దీగా చేపట్టి అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజే యాలని ఎంపీపీ అరిగెల మల్లికార్జున్ యాదవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని రౌట సంకెపల్లి, రహపల్లిలో నిర్వహించిన గ్రామ సభల్లో పాల్గొని ప్రజాపాలన దర ఖాస్తుల కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. అనంతరం పాఠశాలను పరిశీలించి విద్యార్థులకు నాణ్య మైన భోజనం అందించాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో వైస్ ఎంపీపీ సుంకరి మంగ, డీసీసీ అధ్యక్షుడు కె.విశ్వప్రసాద్‌రావు, సర్పంచ్ పెద్దపెల్లి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కిష్టయ్య, ఎంపీడీఓ శశికళ, ఏపీవో చంద్రశే ఖర్, ఏపీఎం శ్రీనివాస్, కార్యదర్శులు, వార్డు సభ్యులు నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

• ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి

వాంకిడి,జనవరి 5: ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ రహీమొద్దీన్,ఎంపీడీవో శివకుమార్ అన్నారు. మండ లంలోని పిప్పర్ గొంది, చౌపన్‌గూడ, ధాబాదొడ్డి గూడ గ్రామాల్లో సర్పంచ్‌ల అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభల్లో వారు పాల్గొని మాట్లాడారు. దరఖాస్తు ఫారాల్లో పూర్తి సమాచారం నింపాలని గ్రామస్తులకు వారు సూ చించారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

• నేడు దరఖాస్తుల స్వీకరణకు చివరి రోజు

పెంచికల్‌పేట్, జనవరి 5 : శనివారం అభయహస్తం ఐదు గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణకు చివరి రోజని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ వెం కటేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండలంలోని ఆయా గ్రామపంచాయతీల్లో దరఖాస్తులను పంచాయతీ కార్యదర్శులు స్వీకరించారు. ప్రజలు గ్రామపంచాయతీ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీల్లో దరఖాస్తులను అందజేయాలన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రా మాల పంచాయతీ కార్యదర్శులు,అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

కాగజ్‌నగర్: ప్రజాపాలన దరఖాస్తులు ఆన్‌లైన్ చేయాడానికి ఏర్పాట్లు చేస్తున్నా మున్సిపల్ కమిషనర్

• దరఖాస్తుల ఆన్‌లైన్‌కు ఏర్పాట్లు

కాగజ్‌నగర్, డిసెంబర్ 5: మున్సిపల్ కార్యాల యంలో ప్రజాపాలన దరఖాస్తులు ఆన్‌లైన్ చేయాడానికి మున్సిపల్ కమిషనర్ అంజయ్య శుక్రవారం ఏర్పాట్లు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు ప్రజాపాలనలో భాగంగా దరఖాస్తులు స్వీకరి స్తున్న విషయం తెలిసిందే. శనివారం చివరి రోజు కావ డంతో ప్రజలు ఆరు గ్యారెంటీల కోసం చేసుకున్న దర ఖాస్తులను ఆన్‌లైన్ చేయాడానికి కార్యాలయంలో 30 వార్డులకు సంబంధించి ఆన్‌లైన్ చేయాడానికి 30 కం ప్యూటర్లు ఏర్పాటు చేస్తున్నారు. మున్సిపాలిటీ పరిధి లోని 30 వార్డుల నుంచి పథకాల లబ్ధి కోసం ఈ నెల 4 వరకు 12,865 దరఖాస్తులు వచ్చాయని స్పష్టం చేశా రు. మున్సిపల్ సిబ్బంది క్రాంతి, బంగారు శ్రీనివాస్, డీఎంసీ మోతీరాం ఖుద్దుస్, తదితరులు పాల్గొన్నారు.

• కొనసాగుతున్న దరఖాస్తుల స్వీకరణ

రెబ్బెన, జనవరి 5 మండలంలోని 24 గ్రామాల్లో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతున్నదని ఎంపీడీవో పరికిపండ్ల శ్రీనివాస్ తెలిపారు. శనివారం సాయంత్రం 6గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని పేర్కొన్నారు. దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ కూడా ప్రారంభమైందని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరూ రసీదు తీసుకోవాలని ఎంపీడీవో సూచించారు.

ఆసిఫాబాద్: గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీపీ మల్లికార్జున్ యాదవ్

రెబ్బెన: నవేగాంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న సర్పంచ్ వడై మాధవి

రంగయ్య దంపతుల సేవలు అభినందనీయం



కడెర్ల రంగయ్య దంపతులను సన్మానిస్తున్న ఎంపీ సోయం బాపురావు

కెరమెరి, జనవరి 5 : జాతీయ ఉత్తమ ఉపాధ్యా యుడు కడేర్ల రంగయ్య దంపతుల సేవలు అభినందనీ యమని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎంపీ సోయం బాపూరావు అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఎంపీ నివాసంలో రంగయ్య దంపతులను ఆయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని మారుమూల గ్రా మమైన సావర్ఖేడా పాఠశాలలో ఉన్నత విద్యనందించి గ్రామానికి జాతీయ స్థాయి గుర్తింపు రావడంలో రంగయ్య సార్ దంపతుల కృషి ఎంతో ఉందని కొనియా డారు. రంగయ్య సార్ సతీమణి వీణ సైతం ఉన్నతమైన బోధన అందించి ఇటీవల సావిత్రి బాయి పూలే జయం తి సందర్భంగా జాతీయ స్థాయి పుర స్కారం లభించడం అభినందనీయమన్నారు. పాఠశాల, గ్రామ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని, త్వరలో ప్రధాని నరేంద్ర మోడీతో భేటీ అయ్యేలా కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. అనంతరం కుమ్రం భీం మనవడు సోనేరావు దంపతులను ఎంపీ సన్మానించారు.

సికిల్‌సెల్స్ నిర్ధారణ పరీక్షలపై తనిఖీ

కెరమెరి పీహెచ్‌సీలో సిబ్బందితో మాట్లాడుతున్న వైద్యారోగ్య శాఖ అదనపు డైరెక్టర్ అమర్‌సింగ్

కెరమెరి, జనవరి 5 : కొలాం ఆదివాసీ గ్రామాల్లో వైద్య సిబ్బంది నిర్వహిస్తున్న సికిల్ సెల్స్ వ్యాధి నిర్ధారణ పరీక్షల పనితీరును శుక్ర వారం అడిషనల్ డైరెక్టర్ అమర్‌సింగ్ పర్యవే క్షించారు. ప్రమాదకరమైన సికిల్‌సెల్స్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు ముందుగా కొలాం గిరిజ నుల్లో అమలు చేయాలని ప్రభుత్వ ఆదే శింద న్నారు. ఈమేరకు వైద్య సిబ్బంది గ్రామాల్లో ఏ మేరకు వైద్య పరీక్షలు నిర్వహి స్తున్నారో తెలుసుకునేందుకు గ్రామాల్లో పర్య టించా రు. అనంతరం కెరమెరి పీహెచ్‌సీలో సిబ్బం దితో మాట్లాడి వివరాలు తెలు సుకు న్నారు. ఆయన వెంట డీఎంహెచ్‌వో తుకా రాం భట్, డిప్యూటీ డీఎంహెచ్‌వో సుధాకర్ నాయక్, ఇన్‌చార్జి వైద్యాధికారి వినోద్ కుమార్, పీహె చ్‌సీ సిబ్బంది ఉన్నారు.

వర్ధంతి సభను విజయవంతం చేయాలి

హైమన్ డార్ఫ్ దంపతుల వర్ధంతి పోస్టర్లను విడుదల చేస్తున్న ఆదివాసీ నాయకులు

జైనూర్ జనవరి 5: మండల కేంద్రంలో శుక్రవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవరావ్ హైమన్‌డార్ఫ్ బెట్టి ఎలిజ బెత్‌ల 37వ వర్ధంతి సభ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసుల జీవన స్థితిగతులను అధ్యయనం చేసి ఐటీడీఏల నిర్మాణాలకు కృషి చేయడంతోపాటు ఆది వాసీ సంస్కృతి సాంప్రదాయాలను ఆచరించి ఆదివాసుల కోసం ఆసువులు బాసిన హైమన్ డార్ఫ్ బెట్టి ఎలిజబెత్‌ల 37వ వర్ధంతిని మండలంలోని మార్లవాయి ఆయన నివసిం చిన గ్రామంలో పెద్దఎత్తున నిర్వహించేందుకు ఆదివాసులంతా సభకు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాద వరావు, మండాడి చంద్రబాన్, ఆడ హన్మం తరావు మార్లువాయి సార్మెడి జుగ్నాక దేవు రావు, ఉర్వేత ప్రకాశ్, కనకరాంజీ, కుమ్రం దుందేరావు తదితరులు ఉన్నారు.

డీఎఫ్‌వో కార్యాలయాన్ని ముట్టడిస్తాం

రెబ్బెన నర్సరీలో మాట్లాడుతున్న ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్

రెబ్బెన, జనవరి 5 : మండల కేంద్రంలోని నర్సరీలో పని చేస్తున్న కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, లేకపోతే ఈ నెల 10న జిల్లా కేంద్రంలోని డీఎఫ్‌వో కా ర్యాలయాన్ని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ముట్టడిస్తామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ హెచ్చరించారు. మండల కేంద్రంలోని నర్సరీలో శుక్రవారం మాట్లాడుతూ.. ప్రతినెలా వేతనాలు చెల్లించక పోవడంతో నర్సరీ కార్మికులు తమ కుటుం బాలను పోషించుకోలేక అనేక ఇబ్బందులకు గురవుతున్నరన్నారు.ఉన్నతాధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నర్సరీ కార్మికులకు కనీస వేతనం రోజు కూలీ 600 రూపాయలు చెల్లించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. అలాగే ప్రమాద బీమా రూ.10 లక్షలు చెల్లించాలని డిమాండ్ వారు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఫారెస్ట్ నర్సరీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘమిత్ర, కార్మి కులు సుమలత, సతీశ్, శంకరమ్మ, కవిత, దశరథ్, పెంటయ్య, తార, లక్ష్మి, కమల, నిర్మలతో పాటు పలువురు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319407-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
GST 5% వర్తించును
91827 77676, 91827 77679
91827 77671, 91827 77677

నేటి బీమా రేపటికి ధీమా

కౌటాల: తాటిపల్లిలో బ్యాంక్ సేవలపై అవగాహన కల్పిస్తున్న మేనేజర్ నరసింహస్వామి

కౌటాల, జనవరి 5: నేడు చేసే బీమా రేపటి మన కుటుంబానికి ఎంతో ధీమానిస్తుందని తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ నరసింహస్వామి అన్నారు. శుక్రవారం మండలంలోని తాటిపల్లి గ్రామంలో బ్యాంకు సేవలపై అవ గాహన కల్పించారు. టీజీబీలో అనేక రకాల బీమా పథకా లు తక్కువ ప్రీమియంతో ఎక్కువ లాభాలు కలిగినవి అం దుబాటులో ఉన్నాయని ప్రతి ఒక్కరూ తప్పకుండా బీమా చేసుకోవాలన్నారు. బీమా చేసుకోవడం వల్ల మన కుటుం బాలకు కొండంత ధీమా కలుగుతుందన్నారు. బ్యాంకులో తక్కువ వడ్డీలతో అనేక రకాల రుణాలు ఇస్తున్నట్లు, రుణం తీసుకున్న ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుం డా చెల్లించా లని అలాంటప్పుడే తక్కువ వడ్డీ పడడంతో పాటు తిరిగి ఎక్కువ మొత్తంలో రుణాలు పొందవచ్చన్నారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు బ్యాంకు నుంచి ఫోన్ చేస్తున్నామని మీ వివరాలు అడిగితే ఇవ్వకూడదన్నారు. బ్యాంకు సిబ్బంది ఎప్పుడు ఫోన్‌లో వివరాలు అడగరని, అలా ఏదైనా అడిగితే బ్యాం కులో సంప్రదించాలని ఆయన సూచించా రు. ఆయన వెంట అకౌంటెంట్ రాజేశ్, సర్పంచ్ సోయం సురేశ్, సీఎస్పీ మోరేశ్వర్, మాజీ ఎంపీటీసీ రోహిణే ఆనందరావు, గ్రామస్తులు ఉన్నారు.

• ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

కాగజ్‌నగర్ టౌన్, జనవరి 5 : నాబార్డ్ ఆధ్వర్యంలో ఎంవీ గ్రామీణ జానపద కళల సంస్థ, తెలంగాణ గ్రామీణ బ్యాంకు కాగజ్‌నగర్ శాఖ (పెట్రోల్‌పంప్ ఏరియా) ద్వారా స్థానిక వసుంధర్ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఆర్థిక, డిజిటల్ అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. కళాజాత బృందం సభ్యులు కళాజాత ప్రదర్శన ద్వా రా విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ బ్యాంకు మేనేజర్ జాన్ రాజా అభిషేక్ పాల్గొని బ్యాంకింగ్ ఆవశ్యకత, ఖాతాదా రులు చేయాల్సిన డిపాజిట్లను వివరించారు. విద్యార్థులు ఇప్పటి నుంచే పొదుపు చేయడం అలవాటు చేసుకోవా లన్నారు. అదేవిధంగా ప్రధానమంత్రి జీవన్ జ్యోతి, సురక్ష యోజన పథకాలపై అవగాహన కల్పించారు. కళాశాల కరె స్పాండెంట్ రాజమౌళి, ప్రిన్సిపాల్ ప్రమీల, కళాజాత బృందం సభ్యులు రాఘవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకూ అయోధ్య అక్షింతలు పంపిణీ

ఆసిఫాబాద్, జనవరి 5: అయోధ్య అక్షింతల పంపిణీ కార్యక్రమంలో భక్తులు స్వచ్ఛందగా పాల్గొనడంతో ఊరూ రా ఎక్కడ చూసినా అయోధ్య అక్షింతల పంపిణీ కార్య క్రమం దర్శనమిస్తున్నది. శుక్రవారం తుంపల్లి గ్రామస్తులు జిల్లా కేంద్రంలోని కోదండ రామలయంలో ఉన్న అయో ధ్య అక్షింతలను సాంప్రదాయబద్ధంగా భజనలతో వచ్చి వాటిని తీసుకెళ్లి తమ గ్రామంలో ఊరేగింపుతో పంపి ణీ చేశారు. పట్టణంలోని బ్రాహ్మణవాడ, రాజంపేట, పైకాజీ నగర్ ఏరియాలో మహిళా భక్తులు అక్షింతలను ఇంటింటా తిరుగుతూ పంపిణీ చేశారు.

• ప్రజల భాగస్వామ్యంతోనే అక్షింతల పంపిణీ

అయోధ్య అక్షింతల పంపిణీ కార్యక్రమంలో ప్రజల నుంచి వస్తున్న స్పందన మరువలేనిదని శ్రీ రామజన్మ భూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ కమిటీ సంయోజక్ ఇరుకుల్ల అంజ నేయులు అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లా డారు. ఇప్పటి వరకు మండలంలో 5 వేల కుటుంబాలకు ఫొటో,కరపత్రం,అంక్షితలు అందించామన్నారు. బోనగిరి సతీశ్‌బాబు, గుర్రాల వెంకటేశ్వర్లు, వేణుగోపాల్, కోటేశ్వ ర్‌రావు, భోగ మధుకర్, కాండ్రే విశాల్ పాల్గొన్నారు.

• పెంచికల్ పేట్ మండలంలో..

పెంచికల్‌పేట్,జనవరి 5: మండలంలోని ఎల్లూర్ శ్రీ ప్రసన్నాంజనేయ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం గడపగడపకూ అయోధ్య అక్షింతలను పంపిణీ చేశారు.

ఆసిఫాబాద్: బ్రాహ్మణవాడలో అయోధ్య అక్షింతలను పంపిణీ చేస్తున్న మహిళలు

అదేవిధంగా చెడ్వాయి, అగర్ గూడ గ్రామాల్లో కూడా అయోధ్య అక్షింతల వితరణ చేశారు. ఎల్లూరు ఆలయ అర్చకులు మూలమఠం గురువయ్య, ఆలయ కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ గౌడ్, శంకర్ గౌడ్,హన్మ గౌడ్, హనుమంతు, భుజంగరావు,సురేశ్ చారి, చంద్రశేఖర్, రుక్మాంగ్, రాజగౌడ్, చంద్రకాంత్, అశోక్, సోమయ్య, చంద్రయ్య మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

• ఎల్కపల్లిలో అక్షింతల శోభాయాత్ర

బెజ్జూర్, జనవరి 5: మండలంలోని ఎల్కపల్లి గ్రామ శ్రీ అభయాంజనేయ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఎల్కపల్లిలో అయోధ్య పూజిత అక్షింతలతో శోభా యాత్ర ను నిర్వహించారు. ప్రతి ఇంట్లో మహిళలు మంగళహార తులతో పల్లకీ సేవాకు స్వాగతం పలికారు. అనంతరం అక్షింతలను ప్రతి ఇంటికి అందజేయనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

నర్సరీ పనులు ప్రారంభం

కౌటాల గ్రామపంచాయతీ పరిధిలో నర్సరీ పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ విశ్వనాథ్

కౌటాల, జనవరి 5: కౌటాల గ్రామపంచాయతీ పరిధిలో నర్సరీ పనులను ఎంపీపీ బసార్కర్ విశ్వనాథ్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో నర్సరీ పనులు నాణ్యతతో పూర్తి చేయా లన్నారు. నాటిన ప్రతి మొక్క బతికేలా చూడాలని చెప్పారు. నర్సరీలో కేటాయించిన మొక్కలను పెంచే విధంగా చూడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నస్రుల్ల ఖాన్, సర్పంచ్ వొజ్జల మౌనిష్, పంచాయతీ కార్యదర్శి సాయి కృష్ణ, ఈజీఎస్ ఈసీ సంతోష్, తదితరులున్నారు.

జడ్పీటీసీ ఇంటికి నిప్పు పెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు

బెజ్జూర్, జనవరి 5 : మండల జడ్పీటీసీ పంద్రం పుష్పలత ఇంటికి గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. ఆమె తెలిపిన ప్రకారం.. మండలంలోని సోమిని గ్రామంలో తన నివాసంలో ఇటీవల చేళ్లలో నుంచి తీసిన పత్తిని ఇంటి ఆవరణలో ఇంటి తలుపులకు ఆనుకొని భద్రపర్చి ఉన్నట్లు తెలిపారు. త్వరలో దానిని విక్రయించాల్సి ఉండగా గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఇంటికి నిప్పు పెటా రని ఆమె వాపోయారు. దీంతో ఒకేసారి మంటలు లేవకుండా నెమ్మదిగా కాలడంతో శుక్రవారం ఉదయం గమనించి చుట్టు పక్కల వారి సహాయంతో మంటలు ఆర్పినట్లు తెలిపారు. అప్పటికే 20 కిలోల వరకు పత్తితో పాటు కొత్తగా తయారు చేయించిన తలుపు కూడా కాలిపోవడంతో సుమారు రూ.20 వేల ఆస్తి నష్టం జరిగినట్లు తెలిపారు. ఈవిషయంపై ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్ఐ విక్రమ్ ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు గ్రామస్తులు ఉన్నారు.

పత్తి దగ్ధం

కాగజ్‌నగర్, డిసెంబర్ 5 : పట్టణంలోని భట్టుపల్లి చౌరస్తా లోని సంతోష్ అనే పత్తి వ్యాపారికి చెందిన పత్తి శుక్రవారం ప్రమాదవశాత్తు నిప్పంటుకొని దగ్ధమైంది. దాదాపుగా రూ.30 వేల విలువ గల పత్తి దగ్ధమైనట్లు బాధితుడు తెలిపారు. అగ్ని మాపక సిబ్బంది సకాలంలో చేరుకొని మంటలను అదుపు చేయడంతో భారీ నష్టం తప్పింది.

పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

ఆసిఫాబాద్ : కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు

ఆసిఫాబాద్, జనవరి 5 : జిల్లాలోని వసతి గృహాల్లో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానం లో పని చేస్తున్న కార్మికుల పెండింగ్ వేతనా లను విడుదల చేయాలని శుక్రవారం ఐఎఫ్ టీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ హేమంత్ సహ దేవరావుకు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకుడు శ్రీనివాస్ మాట్లాడుతూ, ఎస్సీ,బీసీ వసతి గృహాల్లో వాచ్‌మెన్,కామటీ, కుక్కు,స్కావేంజర్ తదితర కార్మికులకు 11 నెలల నుంచి జీతాలు చెల్లించడంలేదని , వారికి అనేక రకాలుగా ఇబ్బందులున్నాయ న్నారు. వెంటనే వేతనాలను విడుదల చేసి వారికి న్యాయం చేయాలని కోరారు. కార్యక్ర మంలో పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి, నాయకులు లత, కవిత, కోము రయ్య, లక్ష్మి, శారద, రమాదేవి, రేవతి, కవి త, రాణి, రమ్య, పుష్పలత, రత్నమాల తది తరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

కాగజ్‌నగర్ : విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న పట్టణ సీఐ బుద్దే స్వామి

కాగజ్‌నగర్, డిసెంబర్ 5 : పట్టణంలోని ఏకలవ్య మోడల్ స్కూల్‌లో పట్టణ సీఐ బుద్దే స్వామి, సీసీఎస్ సీఐ ముత్యాల రాజు శుక్రవా రం విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా పట్టణం లోని నౌగాం బస్తీకి చెందిన వివేకానంద యూత్ సహకారంతో దుప్పట్లు పంపిణీ చేశా రు. కానిస్టేబుల్ కిరణ్, యూత్ ప్రతినిధులు తిరుపతి, మహేందర్, రవి, శ్యాంసుందర్, వెంకటేశ్, మహేశ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.